అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
బుధవారం 14 జూన్ 2023



కొండపైన తునికలు కొలతల అధికారులు తనిఖీలు



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపైన తూనికలు కొలతల అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. వినియోగదారుల ఫిర్యాదుతో ఆలయ ప్రాంగణంలో ఉన్న వర్తక సంఘం దుకాణాదారులు ఎమ్మార్పీకు వ్యతిరేకంగా వాటర్ బాటిళ్లను రూ.5లకు అధికంగా విక్రయించడంతో రెండు కేసులో నమోదు చేసినట్టు జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ఎస్.సంజయ్ క్రిష్ణ తెలిపారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	43.5°	24.8°
సూర్యాపేట	42.1°	34.6°
యాదాద్రిభువనగిరి	41.6°	31.0°



చెలరేగిపోతున్న... మట్టి మాఫియా

జిల్లాలో మట్టిమాఫియా చెలరేగిపోతున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు కేవలం 40 కిలోమీటర్ల దూరంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడం ఒక అంశమైతే, యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి కేవలం ఐదు నుంచి పది కిలోమీటర్ల దూరంలో భువనగిరి మండలంలోని పలు గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో మట్టి బంగారంమవుతోంది. జిల్లా కేంద్రం పక్కన భూస్వాముల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్న గుట్టలు, చెట్లు, పుట్టలు , మట్టి ,వ్యవసాయ భూములు మాయమవుతున్న పరిస్థితి నెలకొంది.

- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు
- ప్రశ్నిస్తే.. దాడులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరిలో మట్టిని అమ్ముతూ కొంతమంది కాలమెల్ల దీస్తుండగా, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా భూస్వాములు అధికారుల అండదండలతో, రాజకీయ నాయకుల ప్రోద్బలంతో మట్టిని తరలిస్తున్నారు. వివరాలను పరిశీలిస్తే మండలంలోని రాయగిరి రెవెన్యూ పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 259లో ప్రభుత్వ భూమి కలదు. అట్టి భూమిలో రాత్రిపూట బడా భూస్వాములు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు జేసీపీ, ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తరలిస్తున్నారు.

5000 ట్రిప్పులకు పైగా తరలింపు...

ప్రభుత్వ భూమి 259 సర్వేనెంబర్ తో పాటుగా కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ముత్తిరెడ్డిగూడెం మీదుగా నారాయణపురం వరకు వెళ్తున్న కాలువ వద్ద మట్టినికూడా వదలడం లేదు. పగలనకా రాత్రనక బడా భూస్వాములు మట్టిని తరలిస్తుండగా రైతుల అడ్డుకొగా వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇలా సుమారు 5000 ట్రిప్పుల వరకు మట్టిని తరలించినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాగా ఆ బడ భూస్వామి సుమారు 30 ఏండ్ల క్రితం రైతులు వద్ద కారు చౌకగా కేవలం రూ.10వేల నుంచి 20 వేల ఎకరం చొప్పున కొనుగోలు చేసి, సుమారు 40 ఎకరాలకు పైగా పోగు చేశారు. ఆ భూమిలో చిన్న, సన్న కారు రైతులు ఉండగా గతంలో చిన్న చిన్న సాగునీటి కాలువలు, రైతులకు సంబంధించి ప్రభుత్వ భూమికి పోవడానికి పిల్ల బాటలు ఉండేవి. ప్రస్తుతం ఒక్కరే కొనుగోలు చేయడంతో సాగునీటి చిన్న కాలువలు పిల్ల బాటలను మూసివేశారు. ప్రభుత్వ భూమిలోకి చిన్న, సన్న కారు రైతులు గొర్ల కాపరులు వెళ్లకుండా గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా ఆ వ్యక్తి నలపై ఎకరాలకు చుట్టూ సంబంధించి సుమారుగా 6500 ఫీట్లలో 6 ఫీట్ల ఎత్తులో సిమెంటుతో కూడిన రాతి ప్రహరీ గోడను నిర్మించారు. సిమెంటు పనులు నిర్మాణం జరుగుతే గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకోవాల్సిఉన్న అవేమి తీసుకోకపోవడం గమనార్హం.అదెవిదంగా ఆ 40 ఎకరాల భూమిని లెవెల్ చేయడానికి ప్రభుత్వ భూముల నుండి, కాళేశ్వరం కాలువ నుండి సుమారు 20 లక్షల రూపాయలు విలువ చేసే 5000 ట్రిప్పుల పైగా మట్టిని బడా భూస్వామి తరలించినాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి రాత్రిపూట సిండికేట్‌గా ఏర్పాడి మట్టిని తరలించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రిప్పుకు 400 రూపాయల చొప్పున లెక్కిస్తే సుమారు 20 లక్షల రూపాయలకు పైగా ప్రభుత్వ ఆదాయం గండి పడింది. దృష్టి సారించాల్సిన ప్రభుత్వ గ్రామపంచాయతీ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇట్టి విషయంపై కలెక్టర్, ఆర్డీఓ , తహసీల్దార్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన టాక్టర్లు, జేసీబీ వారితో మాట్లాడి కఠిన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వ భూములులలో మట్టి తరలిస్తున్న భూస్వాములు రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించి, చిన్న,సన్న రైతులకు ఉపయోగపడేలా చూడాలనేది రైతుల కోరుతున్నారు. అనుమతి లేని వెంచర్లలో మట్టిని తరలించినట్లు ఆరోపణలు ఉండగా, ఆ వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకొని 10 శాతం భూమిని గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మట్టి తరలింపు పై సమగ్ర విచారణ జరపాలి
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్



ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వ భూములు అక్రమంగా మట్టి తరలింపు పై సమగ్ర విచారణ జరిపి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అక్రమ మట్టి తరలింపు పై విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మట్టి తరలింపు పై అధికారులు చర్యలు తీసుకోవాలి
సర్పంచ్ మాకోల్ సత్యం యాదవ్



గ్రామంలో ప్రభుత్వ భూమికి సంబంధించి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. మట్టిని తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

అక్రమ మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
తహసీల్దార్ వెంకటరెడ్డి

మట్టి తరలింపునకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతుల్లేవు. ఎవరైనా అక్రమంగా మట్టిని తరలిస్తే వారిని బైండోవర్ చేస్తాం. రు. చట్ట ప్రకారం సంబంధిత జేసీబీ, ట్రాక్టర్లను సీజు చేస్తాం.



మహిళా ఆర్థికస్వావలంబన ద్వారానే రాష్ట్రాభివృద్ధి

- సూర్యాపేటలో మహిళా భవన్
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మహిళాల ఆర్థిక స్వావలంబనతో ఆ కుటుంబం,తద్వారా ఆ సమాజం ఆర్థికాభివృద్ధి గట్టిగా సాధిస్తుందని నమ్మే నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. అందుకే కొట్లాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో ఎక్కువగా మహిళల కోసం మహిళల పేరుతో రూపొందించరాని ఆయన తెలిపారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సావాలలో భాగంగా మంగళవారం సూర్యాపేటలో జిల్లాకేంద్రంలో జరిగిన మహిళా దినోత్సవ సంబురాల్లో ఆయన మాట్లాడారు.కుటుంబస్వామ్యంలో మహిళల పాత్ర కీలకం అని ఏ ఇంట్లో అయితే మహిళ ఆర్థికపొదుపు పాటిస్తుందో అది ఆ కుటుంబానికే కాదు,ఆ సమాజానికి,తద్వారా ఆ రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు పడతాయని విశ్వసించే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు.అందుకే తొమ్మిదేండ్లలో మహిళా సాధికారతకు గట్టిపునాదులు వేసి మహిళ పక్షపాతిగా పేరొందినట్టు తెలిపారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో తగ్గిన మాతా, శిశు మరణాల సంఖ్యా తగ్గడమే ఇందుకు తార్కాణమని తెలిపారు. గృహ హింస 2014 కు ముందు వెనుక 6 శాతానికి తగ్గిందని ఆయన వెల్లడించారు. లింగనిర్ధారణపై సంపూర్ణ నిషేధం విధించడంతో పాటు పీడీ యాక్టులతో కట్టడి చేయడంతో బాలికల జననాలు ఘనంగా పెరిగాయన్నారు.షీ టీమ్స్ మహిళలకు రక్షణ కలపించడంతో పాటు వారిలో మానసిక ధైర్యాన్ని ఇనుమడింప చేశామన్నారు.చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా పోలీస్ ఉద్ యోగాలాలోనూ రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా రాజకీయంగా మార్కెట్ కమిటీ నియామకాల్లోనూ రిజర్వేషన్ కల్పించిన మహానేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని కితాబిచ్చారు. అంతేందుకు అత్యంత కష్టం అనుకుంటున్న విద్యుత్ శాఖల్లో కరెంట్ స్తంభాలు ఎక్కి విధులు నిర్వహించే లైన్‌మెన్ ఉద్యోగాలలోను 300 మందిని నియమించిన ప్రభుత్వం కేసీఆర్‌దన్నారు.2014,2018 లలో మహిళా మణులు ఆశీర్వదించి అధికారం అప్ప గించినందుకే మహిళలకు ఇంతటి సంక్షేమమన్నారు. గృహహింస,లైంగిక వేధింపుల నుండి మహిళలకు రక్షణకై ప్రత్యేకంగా సూర్యాపేటలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రంతో మహిళలకు భరోసా కలిగిందన్నారు.ఆ క్రమంలో ఏర్పాటు చేసిన సూర్యాపేట సఖి కేంద్రంలో 87 మంది బాధితులకు నాలుగు కోట్లా ఒక లక్షా 5000 చెల్లించగా మరో 42 మందికి 10 లక్షలా 75 వేలు చెల్లించినట్లు తెలిపారు..2014 తరువాత అందివచ్చిన ప్రతి అవకాశంలోను మహిళలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు బాసట గానే నిలుచున్నారని భవిష్యత్ లోను అంతే ఉండాలని ఆయన మహిళా లోకానికి విజ్ఞప్తి చేశారు.సంబురాలలో మహిళా ప్రతినిధులు, ఉద్యోగులు బతుకమ్మలు,బోనాలతో హాజరయ్యారు.సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయాలతో పేర్చిన బతుకమ్మ మహిళా దినోత్సవ సంబురాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా సంక్షేమశాఖాధికారిణి జ్యోతిపద్మ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్‌చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, పెన్‌పహాడ్ జెడ్పీటీసీ మామిడి అనిత, చివ్వెంల ఎంపీపీ ధరావత్ కుమారి, ఆత్మకూర్‌ఎస్ తహసీల్దార్ పుష్ప,మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల కవిత, మాలోతు కమల,కుంభం రేణుక ,జాటోతు లక్ష్మీ, నిమ్మల స్రవంతి, కొండపల్లి భద్రమ్మ, ధరావత్ నీలాబాయి,బత్తుల లక్ష్మీ ,జ్యోతి శ్రీవిద్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఆశా వర్కర్లకు పారితోషికాలను రూ.18వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శికల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులు దాసరిపాండుతో కలిసి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆశాలకు సెలవులు ఇవ్వకుండా భువనగిరి మండలం, హన్మాపురం ఆశా కార్యకర్త అనిత భర్త చావుకు కారణమైన మండల వైద్యాధికారి ,సిబ్బందిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్వహించారు. ఆశాలపై పని భారం పెరుగుతుందని కానీ పెరుగుతున్న ధరలకనుగుణంగా పారితోషికాలను మాత్రం పెంచడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీ 6 నెలలు పెండింగ్‌లో ఉందన్నారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 16 నెలల ఇన్సెంటివ్ ఇవ్వాలని, పారితోషికాలు రూ.18వేలకు పెంచి, ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి కసగొని లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, కోశాధికారి పుష్ప, బోల్లేపల్లి పీహెచ్‌సీ అధ్యక్షురాలు పల్లేపాటి జ్యోతి, జిల్లా నాయకురాలు అలివేలు, కల్పన, మల్లీశ్వరి, ప్రమీల, లింగ లక్ష్మి రేవతి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం పర్యటన

నవతెలంగాణ -భువనగిరిరూరల్/భూదాన్‌పోచంపల్లి

యాదాద్రిభువగిరి జిల్లాలో కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం మంగళవారం పర్యటించింది. పోచంపల్లి మండలంలోని భీమనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్న బోధనభ్యాసన సామాగ్రిని పరిశీలించారు. ప్రతి తరగతిలో తొలిమెట్టు నిర్వహణ ఫలితాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో లైబ్రరీ నిర్వహణ లను , మన ఊరు మనబడి ద్వారా నిర్మించిన నూతన పాఠశాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. భోజనం ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భువనగిరిలోని మునిసిపల్ కమిషనర్ మీటింగ్ హాల్ లో జరిగిన సమావేశంలో జిల్లాలో తొలిమెట్టు కార్యక్రమ అమలుతీరుపై , ఈ కార్యక్రమంలో యువత లేదా యువ సంఘాలతో భేటీ అయు కమ్యూనిటీ వాలంటీర్ల భాగస్వామ్యంలో ఎలా విద్యార్థులకు బోధన చేసారో తెలుసుకున్నారు. యువ సంఘాల ప్రతినిధి కరున్ మాట్లాడుతూ పిల్లలకు ఆంగ్లం, గణితం, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తునారని తెలియజేశారు. టీఎస్ఐసి ప్రతినిధి అపూర్వ భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంటింటా ఇన్నోవేటర్ , స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్, ఇన్నోవేషన్ సెంటర్ల పనితీరు ను కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం జన్యా అనే సంస్థ వేణు ప్రియ పాఠశాలలలో పిల్లలకు ప్రయోగాత్మకంగా, చేయడం ద్వారా నేర్చుకోవడం అనే పద్ధతిలో పాఠ్యాంశాల భావనలను నేర్చుకునే విధానం, ఫలితాలు ఎలా వచ్చాయెూ అడిగి తెలుసుకున్నారు . అనంతరం యువ కార్యకర్తలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ, విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ అమర్ ప్రీత్ దుగ్గల్,డిప్యూటీ సెక్రెటరీ సుధా మీనా , సీనియర్ కన్సల్టెంట్ ఇంద్రజిత్ వస్తా, రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సెక్రెటరీ వాకటి కరుణ , పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన, విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ బి.వెంకట నర్సమ్మ , రాష్ట్ర సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ యం చంద్రశేఖర్ , రాష్ట్ర టెక్నికల్ ఇంజనీర్ జి.దుర్గ ప్రాసాద్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ , జిల్లా విద్యాశాఖాధికారి కె నారయణ రెడ్డి , సెక్టోరల్ అధికారులు ఆండాలు గారు, శ్రీ శ్రీనివాస్ , కె జోసెఫ్ , భువనగిరి మండల విద్యాశాఖాధికారి నాగవర్ధన్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ పాల్గొన్నారు.



'ప్రాణ' దాతలు

- ఆపదలో ఆదుకుంటున్న యువకులు
- వేలాది మందికి ప్రాణం పోసిన దాతలు
- రక్తదానంకు యువతరం ముందుకు రావాలి
- నేడు రక్త దానం దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆపదలో ప్రాణాలను కాపాడే వారిని ప్రాణదాతలుగా గుర్తిస్తారు. అన్ని దానాల కంటే రక్తదానం చాలా గొప్పది. ఆపదలో ఉన్న వారికి ప్రాణాలు కాపాడడం కోసం నేడు యువకులు బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని కొందరు యువకులు రక్తదానంలో ముందుండి వేలాది మంది ప్రాణాలను కాపాడారు. ఫోన్ చేసిన వెంటనే అక్కడికి చేరుకొని అవసరమైన వారికి రక్త దానం చేసి ప్రాణాలను కాపాడుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు లేని వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. అలా చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి ఆరోగ్యంగా ఉండవచ్చు. రక్తదానం చేసే యువకులు, అధికారులు స్వచ్ఛంద సంస్థల వారితో సోషల్ మీడియాలో గ్రూప్ గా ఏర్పాటుచేసి అవసరమైన వారికి రక్తదానం చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ చిలుక విజయ్ కుమార్ తన స్నేహితులతో కలిసి గ్రూప్ గా ఏర్పాటుచేసి అవసరమైన వారికి రక్తదానం చేస్తున్నారు మిర్యాలగూడ పట్టణం కాకుండా నల్గొండ హైదరాబాదు విజయవాడ ఇతర ప్రధాన పట్టణాల్లోకి వెళ్లి రక్తదానం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పటివరకు 5,000 మందికి పైగా రక్తదానం చేశారని ఎంతోమందికి కరోనా సమయంలో ప్లేట్లెట్స్ అందించి ప్రాణాలు కాపాడారు. వీరి సేవలను గుర్తించి అనేక సేవా సంస్థలను వీరిని సన్మానించి ప్రోత్సహించారు. ప్రపంచ రక్త దానం దినోత్సవ సందర్భంగా యువకులు చేస్తున్న రక్తదానాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో యువకులు రక్తదానంలో ముందుండాలని కోరుకుంటున్నారు.

42 సార్లు రక్తదానం చేశా
చిలుక విజయ్‌కుమార్



ఇప్పటివరకు 42 సార్లు రక్తదానం చేశా. 26 సార్లు రక్తదానం అందిస్తే 16 సార్లు ప్లేట్లెట్ అందించా. ఫోన్ చేసిన వెంటనే స్పందించి రక్తదానం చేస్తున్నా. రక్తదానం చేయడం వల్ల నా శరీరంలో కొత్త రక్తం తయారీ నేను ఆరోగ్యంగా ఉంటున్నా. యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. రక్తదానం చేయడంలో యువకులు బాధ్యతగా వ్యవహరించాలి.



ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే బాధ్యత ప్రజలదే

- నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి
- మన ఊరు మనబడి పనులను త్వరగ దిన పూర్తి చేయాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ -మునుగోడు

గ్రామాలలోని ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు మంగళవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో తెలంగాణ పౌర స్పందన వేదిక నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడికి పిల్లలు ఎందుకు రావడం లేదుఅనే అంశాలపై నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు .ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని , లేనట్లయితే ప్రభుత్వ పాఠశాలలు మూతపడతాయని, ప్రాచ్యాత్య దేశాలలో కూడా పాఠశాల విద్యారంగము 90 శాతం పైగా ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో సర్వీస్ పర్సన్స్ నియమించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పాఠశాలల్లో మన ఊరు మనబడి పనులను వెంటనే పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు హెూంవర్క్ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఇంటికి వెళ్లిన వెంటనే బాధ్యతగా చదువుపై దృష్టి పెడతారని విద్యార్థులకు సూచించారు .బడిబాటలో భాగంగా విద్యార్థుల నమోదులో ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని తెలియజేశారు.కొరటికల్ ఉన్నత పాఠశాలలో బాలురకు మూత్రశాల నిర్మించాలి అని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌరస్పందన వేదిక నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షులు పాల్వాయి అంజి రెడ్డి, గ్రామ సర్పంచ్ వల్లూరు పద్మ లింగయ్య ,ఎంపీటీసీ మిర్యాల లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ లాల్ బహదూర్ , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బూరుగు రమేష్ , యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ దండు లింగయ్య , అనిత , పౌర స్పందన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు శ్రీనివాస్ , గ్రామ ప్రజలు మల్లేష్, లింగయ్య, బొల్లా ప్రవీణ్ , రాధిక, నవ్య, ఉపాధ్యాయులు ఆనంద్, రాములు, వెంకటరెడ్డి , గోవర్ధన్ పాల్గొన్నారు.

ఇంటిదారికి పశువుల కాపరులు

- మండుటెండలో నడుచుకుంటూ ఇంటి పయనం
- తప్పని వలసలు



నవతెలంగాణ-పెద్దవూర

జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు ఎండిపోయి పశుగ్రాసం లభించక గత ఫిబ్రవరిలో దేవరకొండ నియోజకవర్గంలోని, చందంపేట, నాగర్ కర్నూలు జిల్లా పదిర, అచ్చంపేట,అమ్రాబాద్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి అనేక పశువుల కాపరులు తమ పశుసంతతితో ఆంధ్రాకు వలసపోయారు.కొండలు, గుట్టలు సైతం ఎండిపోయి మోడువారడంతో మూగజీవాలను బతికించుకోవడానికి గుంటూరు, సత్తెనపల్లి, మాచర్ల, మార్కాపురం,ప్రాంతాలకు ఐదు నెలల కింద వలసెళ్లారు. జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కరువు విలయతాండవం చేసింది.పశుగ్రాసం లభించక రైతులు తమ పశుసంపదను కాపాడుకోవడానికి వందలాది కిలోమీటర్లు నడుచు కుంటూ ఆంధ్రాప్రాంతానికి వలసపోయారు.తొలకరి ప్రారంభమై వర్షాలు పడుతుండడంతో తిరిగి తమ పశుసంపదతో ఇంటిపయనం పట్టారు.దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట, పొగిళ్ల, కాచరాజుపల్లి, గువ్వలగుట్ట ప్రాంత గిరిజనులు ప్రతి ఏడాదీ వలస పోవడం ఆనవాయితీగా మారింది.దీంతో గుంటూరు, మంచికల్లు, సత్తెనపల్లి ప్రాంతాల నుంచి తిరిగి నాగార్జునసాగర్ నుంచి పెద్దవూర మీదుగా మహబూబ్‌నగర్‌కు పశుసంపదతో వెళ్లిపోతున్నారు.ఐదేండ్లుగా వర్షాలు పడకపోవడం, అడవులు, గుట్టలు, కొండల్లో పశుగ్రాసం లభించకపోవడం కారణంగా 30 ఏండ్లుగా మూగజీవాలను బతికించుకోవడానికి ఫిబ్రవరి మాసంలో ఆంధ్రా ప్రాంతానికి వలస వెళ్లి తిరిగి తొలకరి సమయంలో తమ సొంత గూటికి చేరుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లవుతున్నా వలసలు అరికట్టలేదు. అక్కడ వారికున్న కొద్దిపాటి పంటలు పండించుకొని తిరిగి మళ్లీ ఫిబ్రవరి మాసంలో వలసబాట పడుతుంటారు.ఇది కొన్ని దశాబ్దాలకాలంగా వస్తున్న ఆనవాయితీగా మారింది.ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలకు రూ.కోట్లు ఖర్చు చేస్తుంది.కానీ వలసదారులకు మాత్రం న్యాయం చేయడం లేదు.ఇప్పటికైనా పాలకులు గిరిజన ప్రాంతాల్లో వలసలు పోకుండా చర్యలు, అంతేగాక పశువులకు పశుగ్రాసం అందేలా చూడాలని వలసకాపరులు కోరుతున్నారు.

ఐదు నెలలు నరక యాతన
కేతావత్ సర్దార్.. అమ్రాబాద్



గత ఫిబ్రవరిలో ఆంధ్రాకు పశువులతో వలసపోయాను.ఐదు నెలలు ఎండకు, వానకు, చలికి నరక యాతన అనుభవించాం.సమయానికి తినక అనారోగ్యంతో ఇబ్బందులు పడ్డా.భార్య పిల్లలకు దూరంగా కష్టాలు పడ్డాను.తెలంగాణ వచ్చి పదేండ్లవుతున్నా మాబతుకులు మారలేదు. ఇక మారుతాయో లేదో తెలియని పరిస్థితి వుంది.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డా గిరిజనుల బతుకులు మారలేదు
వీరబోయిన పాండు-అచ్చంపేట



ప్రత్యేక రాష్ర్టం ఏర్పడినామాబతుకులు గతం కంటే కూడా ఘోరంగా వున్నాయి.వందల కిలోమీటర్లు నడకతో వలసలు తప్పడం లేదు. పశువులకు మేత, గిరిజనులకు కూడు దొరకడం లేదు. గిరిజనుల వలసలు అరికట్టికపోతే బతుకులు బుగ్గిపాలు కాక తప్పదు.

మహిళాబంధుగా చరిత్రలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ-దేవరకొండ

మహిళల స్వావలంబన, సాధికారత కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళాబంధుగా చరిత్రలో నిలిచిపోతారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ స్పష్టం చేశారు.మంగళవారం పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణా మహిళా సంక్షేమ దినోత్సవం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ గడ్డపై ఆడపిల్లగా పుట్టడం అదృష్టం అన్నారు.ప్రతి మహిళా ఇంకా అభివృద్ధి లోనికి రావాలని వారి పిల్లలను చదువులోనూ, ఉద్యోగాల్లోనూ, ఇతర రంగాలలోనూ ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఆడబిడ్డల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్న ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందన్నారు.అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశావర్కర్లకు పారితోషికాలు పెంపు చేస్తున్నట్టు తెలిపారు.మహిళా భద్రతకు షీ టీమ్స్, భరోసా, సఖీ


మిర్యాలగూడలో...

కేంద్రాల ద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వంపై కేంద్రంలోని బీజేపీ కక్ష కట్టి అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు.అనంతరం శ్రీనిధి చెక్కులను అందజేశారు.ఉత్తమ మహిళలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపీపీలు మాధవరం సునీతజనార్దన్‌రావు,వంగల ప్రతాప్‌రెడ్డి,జెడ్పీటీసీలు మారుపాకుల అరుణసురేష్‌గౌడ్,కేతావత్ బాలు, వైస్ఎంపీపీలు చింతపల్లి సుభాష్, అర్వపల్లి సరితానర్సింహ,అరేకంటి ముత్యాలమ్మరాములు,రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్లు ముక్కమల్ల బాలయ్య, వెలుగూరి వల్లపురెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, తూంనాగార్జున్‌రెడ్డి టీవీఎన్.రెడ్డి,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు నేనావత్ శ్రీను,మునగాల అంజిరెడ్డి,తస్కిన్ సుల్తానా, పొన్నబోయిన


దేవరకొండలో..

భూదేవిసైదులు,కుంభం స్వేతాశ్రీశైలంగౌడ్,ఉజ్జిని లక్ష్మీసాగర్‌రావు, సీడీపీఓ లావణ్య, ఎంపీడీఓ శర్మ, కమిషనర్ వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ, సంక్షేమమే ప్రభుత్వధ్యేయం

మిర్యాలగూడ :మహిళల రక్షణ, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం మిర్యాలగూడ సీడీపీఓ మమత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు.ముఖ్యంగా రాజకీయంగా ఎదిగేందుకు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారని చెప్పారు.అనంతరం వివిధ రంగాలలో రాణిస్తున్న 25 మంది మహిళలను ఘనంగా సత్కరించారు. మున్సిపల్ డీఈ సాయిలక్ష్మీ, షీ టీం ఎస్సై తబిత, ఆశా,అంగన్వాడీ, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, వివిధ శాఖల మహిళా అధికార, సిబ్బందిని ఉత్తమ సేవలందించినందుకుగాను ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఆధ్వర్యంలో శాలువా కప్పి మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, ఆర్డీఓ బి.చెన్నయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యులుమోసిన్అలీ, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కుర్రవిష్ణు,ఎంపీపీలు నూకల సరళహనుమంతరెడ్డి, బాలాజీనాయక్, నందిని రవితేజ, శ్రీవిద్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చిట్టిబాబునాయక్,జెడ్పీటీసీ లలితాహతిరామ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కేసా.రవి, కమిషనర్ రవీందర్‌సాగర్, ఎంపీడీవోలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, జానయ్య, అజ్మీర దేవిక, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ వెంకటరమణాచౌదరి (బాబి) కౌన్సిలర్లు కుర్ర చైతన్య,అమృతం, దుర్గాసత్యం, నాయకులు బాబయ్య, బీఆర్ఎస్ పట్టణ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్, జొన్నలగడ్డ రంగారెడ్డి, సాథినేని శ్రీనివాసరావు, సైదులుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి

ఎమ్మెల్యే నోముల భగత్

నిడమనూరు :మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.మంగళావారం మండలకేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో దశాబ్ది వేడుకలకు సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈసందర్భగా అంతకుముందు బతుకమ్మ బోనాలతో స్వాగతం పలికి కోలాటాలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పడక ముందు మహిళలకు సరైన గౌవరం లేదన్నారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుండి మహిళలకు అధిక


నిడమనూరులో..

ప్రాధాన్యం కల్పించిన ప్రభుత్వంగా బీఆర్ఎస్ముందువరుసలో నిలిచిందన్నారు.మహిళలకు షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, ప్రసవించిన ఆడపడుచులకు రూ.12 వేలు అందజేస్తుందన్నారు.అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కలిగిన వారికి శాలువా కప్పి సన్మానించారు.మహిళా సంఘాలకు రూ.22 కోట్ల చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌ఖుష్బుగుప్తా, ట్రై కార్ చైర్మెన్ ఇస్లావత్ రాంచంద్రయ్యనాయక్, పీడీ రాజ్‌కుమార్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మెన్లు మర్ల చంద్రారెడ్డి,జవ్వాజి వెంకటేశం ఎంపీపీ బొల్లం జయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి ,సీడీపీఓ పద్మావతి, తహసీల్దార్ ప్రమీల,ఎంపీపీ సలహాదారుడు బొల్లంరవి, మార్కెట్ మాజీ చైర్మెన్ కామెర్ల జానయ్య,మార్కెట్ వైస్‌చైర్మెన్ మెరుగు రామలింగయ్య పెద్దమాము యాదయ సర్పంచులు పోలె డేవిడ్, కేశ శంకర్, రామలింగమ్మ రవి, ఊర రవి, అల్లం శ్రీను, అంగన్‌వాడీ టీచర్లు ,మూల నారాయణమ్మ ప్రేమలత,కోటేశ్వరి పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నెల్లిబండ గ్రామానికి చెందిన బుడిగ ఈదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.మంగళవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పక్షవాతంతో బాధపడుతుండగా పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన పోతుల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



ఆదాయపన్ను శాఖ కమిషనర్, గురుకుల సహాయకమిషనర్లకు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడకు విచ్చేసిన ఆదాయ పన్నుల శాఖ రాష్ట్ర కమిషనర్ లావుడియా జీవన్‌లాల్, షెడ్యూల్డ్ కులాల గురుకుల పాఠశాల,కళాశాలల రాష్ట్ర సహాయ కమిషనర్ హనుమంతు నాయక్‌లను బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.సంఘం అభివృద్ధి కోసం సంఘ నాయకులు నిరంతరం కృషి చేయాలని, జాతిలో వెనుకబడిన వారిని ఉన్నత స్థాయిలో తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, మక్లానాయక్,విద్యాచందర్‌నాయక్,శంకర్ నాయక్,బద్దునాయక్, సీతారాంనాయక్, శ్రీనునాయక్,వెంకన్ననాయక్, భీమ్లానాయక్ పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నేటినుంచి ఈ నెల 30 వరకు 90 గిరిజన తండాల్లో ప్రారంభమయ్యే కాంగ్రెస్ గిరిజన పాదయాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ డిలిగేట్ మెంబర్ కర్నాటి లింగారెడ్డి అన్నారు.మంగళవారం మండలలో కాంగ్రెస్ గిరిజన చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.నాగార్జున సాగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి జనారెడ్డి చేసిన అభివృద్ధి తప్ప గత తొమ్మిదేళ్లలో జరిగిందేమీ ఆరోపించారు.ఈ పాదయాత్ర గేమ్యానాయక్‌తండాలో ప్రారంభమై మండలంలో 22 తండాలు, నియోజకవర్గం లో 90 గిరిజన తండాల్లో పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు.మంగళవారం గేమ్యానాయక్ తండా, జాగ్రం తండ, ఉట్లపల్లి, కోమటి కుంట తండ, భాసోనిబావి తాండ, జయరాం తండా లో పాదయాత్ర ఉంటుందని. తెలిపారు.ఈ యాత్రలో ఎస్ఎస్‌యూఐ,కాంగ్రెస్ యూత్ నాయకులు,ఎస్టీ,ఎస్సీ, మైనార్టీ,బీసీ సెల్ నాయకులు కాంగ్రెస్ గిరిజన జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపి రమావత్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి,పెద్దవూర మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి,వినయ్‌రెడ్డి, తుమ్మ హన్మంత్‌రెడ్డి, బైకాని లక్ష్మయ్య రంజాన్,శివ, ఈద వెంకటేష్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన పాఠ్యపుస్తకాలను పాఠశాల ప్రధానో పాధ్యాయులు మంద సత్యనారాయణ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యా ర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలను భద్రంగా ఉంచు కోవాలని ఉపాధ్యాయులు చెప్పేట టువంటి విద్యాబోధనను సక్రమంగా విని అర్థం చేసుకొని జరగబోయే పరీక్షలో విద్యార్థులు అధిక మార్కులు సాధించే దిశగా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, కే లోక్యానాయక్, శ్రీనయ్య, శ్రీపతిరావు, జనార్దన్ రెడ్డి, అక్కిరెడ్డి ,ఈదయ్య, దేవకుమార్, నల్ల నరసింహ ,కలమ్మ, జగదీష్, మంజుల ,తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



గ్రామాల సమగ్ర అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఆలగడప గ్రామంలో 5లక్షల రూపాయల వ్యయంతో నూతన కల్వర్టు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులను విడుదల చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నూకల సరళ హనుమంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనవత్ చిట్టి బాబు నాయక్, పాక్స్ చైర్మన్ వేలిశెట్టి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, పూసపాటి రాజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మునుగోడు ఎంపీడీఓగా భాస్కర్

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు నూతన ఎంపీడీవోగా ఆర్ భాస్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గత నెల రోజుల క్రితం ఇన్చార్జి ఎంపీడీవో విధులు నిర్వహించిన విజయ్ భాస్కర్ నూతన ఎంపీడీవోకు స్వాగతం పలికి బాధ్యతను అప్పజెప్పారు . ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ మాట్లా డుతూ మండలంలోని ప్రతి గ్రామానికి ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలతో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , ఎంపీ ఓ సుమలత , సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి , మునుగోడు గ్రామ కార్యదర్శి ఎస్ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

ఐలూ రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ



ఈ నెల17,18 తేదీలలో భువనగిరిలో జరిగే ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర మూడవ మహాసభల వాల్ పోస్టర్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకరయ్య, వార్ అధ్యక్షులు నేతి రఘుపతి, ఆవిష్కరించారు. ఈ రాష్ట్ర మహాసభలకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్వల భూమాన్, హైకోర్టు న్యాయమూర్తి కే లక్ష్మణ్, ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలో న్యాయవాదులు ఎదుర్కొనే సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, న్యాయవాదులు సతీష్ కుమార్ బ్రహ్మాచారి శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్లు రాములు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక సర్పంచి దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మనబడి ప్రణాళికతో పాఠశాలలు ఎంతో అభివృద్ధి పరిచా రన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు తడక మల్ల కవిత, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



పల్లె రవికుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలానికి చెందిన గౌడ సంఘం నాయకులు మంగళవారం రాష్ట్ర గీత కార్మిక సంఘం కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.గౌడ కులస్తులకు కూడా కులవృత్తి రూపకంగా ఒక లక్ష రూపాయలు ఆర్థికసాయం అందేటట్టు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనిఆయన్ను కోరారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, గౌడసంఘం మండల నాయకులు పందుల రాములుగౌడ్, చెరుకు శ్రీరాములుగౌడ్, కుక్కుడం ముత్యాలుగౌడ్, గుణగంటి యాదగిరి గౌడ్, అయితగోని యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నకిరేకల్

వికలాంగులకు పింఛన్ పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని నోముల గ్రామ వికలాంగులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కాసింఖాన్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గుండ గొని జంగయ్య, నాయకులు కుంచం సోమయ్య, హాజీ హసేన్, వికలాంగుల సంఘం అధ్యక్షుడు కొప్పు వెంకన్న, సీనియర్ నాయకులు యల్మకంటి జానయ్య, బాధిని రాములు, భూపతి శ్రీను, ప్రేమ్ సాగర్, ఎస్.కె షరీఫ్ పాల్గొన్నారు.

రోడ్డు కబ్జా...బ్లాక్ అయిన మురికి కాలువ

- కాలనీవాసుల నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని 26 వార్డు కాలనీవాసులు



మంగళవారం నిరసనకు దిగారు.అధికారుల తీరుకు నిరసనగా ఆ వార్డు కౌన్సిలర్,కాలనీవాసులు మురికి కాలువలోకి దిగి ఆందోళన వ్యక్తం చేశారు.శాంతినగర్ 26 వార్డు చెందిన ఓ వ్యక్తి అధికార పార్టీ నాయకుల అండదండలతో 14 ఫీట్ల రోడ్డును కబ్జా చేసి కాలువను బ్లాక్ చేయడంతో..మురుగు పారక దుర్గంధం వెదజల్లుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస బాధ్యతగా మున్సిపల్ అధికారులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వార్డులో కాల్వలు, డ్రయినేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరంతా రోడ్లపై ప్రవహిస్తుందన్నారు.ఇళ్ల ముందుకు మురుగునీరు చేరడంతో పందులు, దోమలు స్వైరవిహారంతో రోగాల బారీన పడుతున్నట్లు తెలిపారు.ఇక్కడ ఏడాది నుంచి ఈ సమస్య నెలకొందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగు కారణంగా వారు అనుభవిస్తున్న సమస్యను మీడియా ముందు వెల్లబోసుకున్నారు.



యువశక్తిని మేల్కొల్పేందుకే క్విజ్ కాంపిటీషన్

నవతెలంగాణ-నకిరేకల్

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ యువశక్తిని మేల్కొల్పేందుకు రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి జులై ఒకటో తేదీ వరకు అవకాశం ఉందన్నారు.రిజిస్ట్రేషన్ తో కూడిన వెబ్ లింకును పొందటానికి 7661899899 నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వాలన్నారు. 60 నిమిషాల్లో 60 ప్రశ్నలు సరైన సమాధానాన్ని గుర్తిచాల్సి ఉంటుందన్నారు.విజేతలుగా నిలిచిన వారికి ల్యాప్ టాప్ లు, స్మార్ట్ ఫోన్ లు, ట్యాబ్ లు, మహిలా విజేతలకు ఎలక్ట్రిక్ స్కూటీలను ప్రత్యేక బహుమతులుగా అందించబడునని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, యాసకర్ణాకర్ రెడ్డి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, ముక్కాముల శేఖర్, గన్నపు రెడ్డి భిక్షం రెడ్డి, యానాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎలిజాల నాగారాజు, యూత్ నాయకుడు ఆవుల వేణు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

నవతెలంగాణ-చండూర్

డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి .ఎల్లయ్య ఆదేశించారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి పి .మల్లేష్ తో కలిసి చండూరులోని విత్తనదుకాణాలను తనిఖీలు చేశారు.నకిలీ విత్తనాలని అరికట్టుటలో భాగంగా ఈ తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. విత్తనాల , ఎరువుల దుకాణం లైసెన్సులు వ్యాలిడిటీ , విత్తనాలకు సంబంధించిన బిల్లులు , ఇతర దస్త్రాలు ఉంటేనే ప్రయవిక్రయాలు జరపాలని ,లేనిచో విత్తన చట్టం అనుసరించి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతు సోదరులు విత్తనాల లైసెన్స్ ఉన్న దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేసి సంబంధించిన బిల్లును , ఖాళీ ప్యాకెట్లను సీజన్ మొత్తం అయిపోయేంత వరకు భద్రపరచుకోవాలని కోరిరు. నాగలి సాలు తడిసేంతవరకు వర్షం పడినప్పుడు మాత్రమే విత్తనాలు



వేసుకోవాలని లేనిచో విత్తనాలకు పెట్టే పెట్టుబడి పెరుగుతుందని తెలియజేశారు.

అండాలు మరణం సీపీఐ(ఎం) తీరని లోటు



నవతెలంగాణ-చిట్యాల

సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు, పెద్దకాపర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొత్త అండాలు (80) మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ అవిశెట్టి శంకరయ్య అన్నారు. మంగళవారం పెదకాపర్తి గ్రామానికి వెళ్లి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి వారు ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండాలు గ్రామంలో వ్యవసాయ కూలి పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. అందరిలో మమేకమై ఉండడంవల్ల గ్రామ ఉప సర్పంచ్ గా పని చేసి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. అనంతరం జరిగిన అంత్యక్రియలలో మాజీ సర్పంచ్ గోపగోని ధనంజయ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు సంతాపం ప్రకటించిన వారిలో మండల నాయకులు లడే రాములు వివిధ ప్రజా సంఘాల నాయకులు బుంగపట్ల తిమ్మయ్య ,లోడే విష్ణుమూర్తి, పబ్బతి రెడ్డి భిక్షం రెడ్డి ,మర్రి నాగిరెడ్డి ,సిలివేరు నరసింహ ,రాచమల్ల జానయ్య ,కాటంరాములు, తదితరులు ఉన్నారు.



గొల్ల కురుమల అభివృద్ధి సంక్షేమానికి కృషి

నవతెలంగాణ-కేతెపల్లి

గొల్ల కురుమల సంక్షేమ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండల కేంద్రంలో మంగళవారం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి జడ్పిటిసి బొప్పని స్వర్ణలత వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులు
'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-చివ్వెంల

ఖాళీగా ఉపాధ్యాయులు, ఫోన్లతో కాలక్షేపం చేస్తున్న వైనం. సర్కార్ బడిలో వింత పరిస్థితి' అనే అంశంపై నవతెలంగాణలో ప్రచురితమైన వార్తాకథనానికి మంగళవారం ఎంఈఓ గోపాల్‌రావు స్పందించారు.పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను వివరాలు అడిగితెలుసుకున్నారు.14 మంది పిల్లలకు ఏడుగురు పిల్లలు పాఠశాలకు రావడం జరిగిందని, ఇద్దరు ఉపాధ్యాయులు వచ్చారని తెలిపారు.ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని, పిల్లలందరూ పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

చనిపోతున్నాం.. కాపాడండి

నవతెలంగాణ-చివ్వెంల



హంగు ఆర్భాటంతో పెద్దగట్టు జాతర సందర్భంగా అధికారులు నాటించిన మొక్కలు నీళ్ల లేక, రక్షణ లేక ఎండిపోయి దర్శనమిస్తున్నాయి.రూ.లక్షలు ఖర్చుపెట్టి రెండు వరుసల్లో నాటిన మొక్కలు పూర్తిగా ఎండిపోయి ఖాళీ గుంతలు కనిపిస్తున్నాయి. ప్రజాధనాన్ని మొక్కల పేరుతో దుర్వినియోగం చేస్తున్న వారిని విధుల నుంచి తొలగించాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.



'నాన్నకేం తెలుసు' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని భక్తాలపురం ఆవాసం యర్రంశెట్టిగూడెంకు చెందిన డా.యర్రంశెట్టి కిరణ్‌కుమార్ రచించన 'నాన్నకేం తెలుసు' పుస్తకాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం రాత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రచయిత కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తండ్రి గొప్పతనాన్ని చెప్పే ఈ పుస్తకం ప్రస్తుత యువతకు చాలా అవసరమన్నారు.మంత్రి చేతుల మీదుగా తాను రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, డా.జయసుధ, నీలాల సతీష్ పాల్గొన్నారు.

జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జిగా నాగేశ్వరరావు

నవతెలంగాణ-నేరేడుచర్ల



జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జిగా మున్సిపాలిటీకి చెందిన సరికొప్పుల నాగేశ్వర రావుని ఎన్నుకుంటూ ఆ పార్టీ ఉమ్మడి ఏపీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో సోమవారం ధృవీకరణపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు, ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్‌గౌడ్‌కు,రామ్ తాళ్లూరి, మేకలసతీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

నవతెలంగాణ-తిరుమలగిరి

రోడ్డు ప్రమాదంలో ఒకరుదుర్మరణం చెందిన సంఘటన మున్సిపల్‌కేంద్రంలోని గణేష్ టెంపుల్ సమీపంలో సోమవారం సాయంత్రంచోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎండి యాకుబ్ అలీ కొన్నేండులగా బట్టల షాపులో గుమస్తాగా పని చేస్తున్నాడు.మంగళవారం క్రాస్‌రోడ్డు నుండి పాతగ్రామానికి వెళుతున్న సమయంలో తెలంగాణ చౌరస్తా మోత్కూర్ రోడ్‌లోని ఓ ప్రయివేట్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ద ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తిరుమలగిరి మండలకేంద్రంలో మహిళా సంక్షేమ దినోత్సవం సంబురాలు నిర్వహించారు.ఇందులో భాగంగా బతుకమ్మలతో మహిళలు ఆటాపాటలతో వ్యవసాయ మార్కెట్ నుండి శుభమస్తు ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీగా వెళ్లారు.అనంతరం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జాదీపికాయుగంధర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు.ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి సీఎం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళా సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శమన్నారు.ఆడబిడ్డలను అన్ని విధాల ఆదుకునే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు మహిళా సంక్షేమానికి ఏ రాష్ట్రం చేయమని పనులు తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే గాదరి వివరించారు. సీఎం కేసీఆర్ సర్కార్ అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు ప్రజల వరకు కంటికి రెప్పలా కాపాడుతుందని తెలిపారు. అమ్మ ఒడి వాహనమైన, ఆరోగ్య లక్ష్మి పథకమైన, నీతి అయోగ్ ప్రశంసల వర్షం పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ హర్షం దక్కిందన్నారు. భర్తను కోల్పోయిన అక్కాచెల్లెళ్లకు ఒక అన్నలా, ఒంటరి మహిళలకు తండ్రిలా, ఆడపిల్లలకు మేనమామలా, అవ్వలకు పెద్ద కొడుకులా కొండంత అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌ను యావత్ మహిళలోకం మనసారా ఆశీర్వదిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, బీఆర్‌ఎస్ తిరుమలగిరి మండల అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ పాలపు చంద్రశేఖర్, ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ 'డబుల్' ఇండ్లు సాధించేంతవరకు పోరాటాం

మోతె : డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లు సాధించేంతవరకు అలుపెరగని పోరాటాలకు సిద్ధం కావాలని బీఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజు చేరుకుంది.దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.పేదలకు ఇండ్లు ఇవ్వాలని పోరాటం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులుపై స్థానిక ఎస్సై మహేష్ దాడి చేసిన ఎందుకు సస్పెండ్ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దీక్షలకు కాంగ్రెస్ మండల నాయకులు సామవెంకట్‌రెడ్డి, దోసపాటి చిరంజీవి, రాంపురంతండా సర్పంచ్ నాగునాయక్ మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముల్కూర్ గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు నాగంమల్లయ్యకె.గోపయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్,మండల అధ్యక్షులు వెలుగు మధు, చేగువేరా, వీర మల్ల వెంకట్,శీలం సతీష్, ఎల్లయ్య, మల్లికా విజయలక్ష్మి,నాగలక్ష్మి, గోపి, రమణ, రేణుక పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట



- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం మహిళాసంక్షేమానికి పెద్దపీట వేసిందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ఆర్ఎస్వీ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.ఎక్కడ కనివిని ఎరుగనిరీతిలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మహిళా సంక్షేమదినోత్సవం నిర్వహించామన్నారు. .అనంతరం మహిళా ప్రజాప్రతినిధులను, ఉద్యోగస్తులను, ఉత్తమ మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, డాక్టర్ ప్రమీల శ్రీపతిరెడ్డి, శ్రీదేవి, కౌన్సిలర్లు, కల్లూరి పద్మజ, మేదరలలిత, సీడీపీఓలు, సూపర్వైజర్లు, ఏపీఎంలు, మహిళా నాయకురాలు నెమ్మాది దేవమణి, రోజా రమణి, సైదాబీ, పిట్టల భాగ్యమ్మ, సత్యవతి, పార్వతి పాల్గొన్నారు.

కన్నుల పండుగగా మహిళా దినోత్సవం

హుజూర్‌నగర్: పట్టణంలోని లక్ష్మీనర్సింహాఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కన్నుల పండుగగా మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మహిళలకు అన్ని రంగాలలో సముచితమైన ప్రాధాన్యమిస్తూ మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం నింపిందన్నారు.వారి ప్రతిభాపాటవాలకు పట్టం కట్టిందన్నారు 50% రిజర్వేషన్ అమలు చేసిందన్నార కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలను అమలు చేస్తూ పేద మహిళ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడ్డాడన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 11 గురుకుల పాఠశాలలు ఉండగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థి 1000కి 991 మార్కులు సాధించి సత్తా చాటిందన్నారు.ఈ సందర్భంగా ఆ విద్యార్థిని సన్మానించారు.ఈ సందర్భంగా సామూహిక శ్రీమంతా లు నిర్వహించారు.తమ వృత్తిలో ప్రతిభ పాటవాలుప్రదర్శించిన మహిళా



ఉద్యోగులకు సన్మానం చేశారు.ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫొటోసెషన్ ప్రదర్శకులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి,తహసీల్దార్ జయశ్రీ, జెడ్పీటీసీ సైదిరెడ్డి, కొండానాయక్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, పలు మహిళా సంఘాలకు సంబంధించిన ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి

నవతెలంగాణ-మద్దిరాల



ఐకేపీకేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో జరిగిన పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు చేసి నెల రోజులు గడుస్తున్నా నేటికీ రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమకాకపోవడంతో రైతులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ధాన్యం అమ్మిన డబ్బులు రాక వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నడంతో రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాల న్నారు. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు అమ్మకుండా వ్యవసాయ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండలకార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, శాఖ కార్యదర్శి రామ్మూర్తి, శాఖ సభ్యులు వెంపటి మల్లయ్య,ఏసు, సుధాకర్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్రను జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షురాలు వెలది పద్మావతి

నవతెలంగాణ-కోదాడరూరల్



రాష్ట్రంలో ఇండ్లు,స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులకు తక్షణమే కేటాయించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుండి 27వ తేదీవరకు చేపట్టిన బస్సుయాత్రను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో బస్సు యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ఈనెల 18వ తేదీన మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి బస్సుయాత్ర వస్తుందన్నారు. ఇండ్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వం నిర్బంధం వెంటనే ఆపాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు.ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని కోరారు.ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5.50 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. గతంలో పట్టా పొందిన పేద వాళ్లకు ఇండ్ల జాగా సరిహద్దులను నిర్ణయించి భూమిని అప్పగించాలి కోరారు.రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు ఇతర కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను అప్పనంగా రెగ్యులరైజ్ చేసి వారికి కట్టబెట్టడానికి జీవో 58 ఉపయోగపడుతుంది అని, ప్రభుత్వ జీవోలో ఉన్న నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుడిసెవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సందీప్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఉపతపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదుకేంద్రాన్ని స్థానిక పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఉప తపాలా కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఆధార్ సవరణలో భాగంగా 10 ఏండ్లు నిండిన ప్రతి ఆధార్ కార్డును నవీకరించుకోవాలని సూచించారు.ఈ నమోదు కేంద్రంలో పేరు, పుట్టినతేదీ,చిరునామా, మొబైల్ నెంబర్, వేలిముద్రలు, ఫొటో మార్పులు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్ జి.రవి, తపాలా సిబ్బంది జి.లలిత,



డి.శ్యాంసన్, మెయిల్ ఓవర్సీర్ ఎంఏ మతిన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాణ్యతాపమాణాలకు ఎంపికైన అర్వపల్లి ప్రాథమిక వైద్యశాల

నవతెలంగాణ-అర్వపల్లి

జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అర్వపల్లి ప్రాథమిక వైద్యశాల ఎంపికైనట్టుగా ప్రాథమిక వైద్యాధికారి మణిదీప్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ సందర్శించి ప్రాథమిక వైద్యశాలలో రెండు రోజులపాటు ఉండి 180 రికార్డులను తనిఖీ నిర్వహించింది.వైద్యశాలలో ల్యాబ్‌రూమ్‌ను, ఫార్మసీ రూమ్‌ను, డెలివరీ రూమ్‌ను, జనరల్ వార్డు రూమ్‌ను, అన్ని తనిఖీ చేసి ఆ రిపోర్ట్‌ను జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థఢిల్లీ వాళ్లకు నివేదిక రిపోర్టును సమర్పించారన్నారు.ఆ సంస్థ వాళ్ళు ఆ నివేదికను పరిశీలించి ప్రాథమిక వైద్యశాలకు72.73శాతం స్కోర్ వేయడం జరిగిందన్నారు.ఈ నివేదికలో పాస్ కావాలంటే 70శాతం స్కోర్ ఉండాలని కానీ మనపీహెచ్‌సీకి 72.73శాతం స్కోర్ వచ్చిందన్నారు.దీంతో ఉత్తమ అవార్డును అందుకున్నామన్నారు.ఆయన వెంట సీహెచ్ఓ చరణ్ వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశావర్కర్స్ ఉన్నారు.

అమిత్‌షా పర్యటనను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 15వ తేదీన ఖమ్మం జిల్లాకేంద్రంలో జరిగే అమిత్‌షా పర్యటనలు భారీ ఎత్తున జయప్రదం చేయాలని బీజేపీ ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి, తుంగతుర్తి నియోజకవర్గ ఖమ్మం సభ పర్యవేక్షణ ఇన్‌చార్జి కొత్త అశోక్ కోరారు.మంగళవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రజలు చైతన్య పరచడానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఖమ్మం లో జరిగే పర్యటనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం నుండి 12,000 మందిని ఖమ్మం సభకు సమీకరించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరాలపూలమ్మ,మల్లెపాక సాయిబాబా, ఎల్సోజు దీనదయాల్,వేల్పుల బంగార్రాజు, చిర్రబోయిన హనుమంతుయాదవ్, భూతంసాగర్, కూరాకుల వెంకన్న,నాగువెంకన్న, పగిళ్లశంకర్, మోల్కపురి చిరంజీవి, బాలకృష్ణ, కె.శంకర్, నాగయ్య, జిన్నా అశ్విన్, సత్తయ్య మధు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి రాని సైట్

నేరేడుచర్ల: సైట్ అందుబాటులోకి రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాపోలు నవీన్ అన్నారు.ఈవిషయమై స్థానిక నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులవృత్తులు, చేతివృత్తులు చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ఆర్థికసాయం ప్రకటించిందన్నారు.దీనికోసం అప్లై చేసుకోవడానికి తహసీల్దార్ కార్యాలయంలోకి రాగానే సైట్ ఓపెన్ అవ్వక, మండుటెండలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. కొంతమంది లక్ష రూపాయల మాట దేవుడెరుగు, ఈ ఎండకు తిరిగి తిరిగి వడదెబ్బకు చచ్చిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. వెంటనే ఈ సమస్య పై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షులు తకెళ్ళ నాగార్జున, వెంకటేశ్వర్లు, బాబు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రాజ్యసభ సభ్యులు బడుగుల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య బడుగులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ సురేందర్‌నాయక్, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేశ్‌గౌడ్,రవికుమార్,జలంధర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో రాజ్యసభ్య సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి పంచారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, తిరుమలగిరి మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి,మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్, ఎంపీపీ నెమరుగోమ్ముల స్నేహలత సురేందర్ రావు, జెడ్పీటీసీ దూపటిఅంజలి రవీందర్,ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పన కోసం తన వంతు కృషి చేస్తున్నానని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు.మంగళవారం 24వ వార్డులో కౌన్సిలర్ గుంజా భవానితో కలిసి రూ.4లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దశలవారీగా అభివృద్ధి కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎడ్ల విజయ్, ఎరగాని గుర్వయ్య, దొంతిరెడ్డి నవీన్‌రెడ్డి, ఎండి.లతీఫ్, గుంజావెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ఎఫ్‌ఎల్‌సీ నిర్వహణ



- పటిష్ట భద్రత మధ్య ఎఫ్‌ఎల్‌సీ నిర్వహణ
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేటకలెక్టరేట్: జిల్లాలో పారదర్శకంగా ఈవీఎం ఎఫ్‌ఎల్‌సీ(ఫస్ట్ లెవల్ చెకింగ్)ని ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు.మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఈవీఎంమిషన్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పటిష్ట భద్రత తో ఎఫ్ ఎల్ సి నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ప్రక్రియ 12 మంది ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాకు వచ్చిన ప్రతీ ఈవీఎం యంత్రంలోని బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల పనితీరు పరిశీస్తామన్నారు. 2019 బ్యాలెట్ యూనిట్లను,1649 కంట్రోల్ యూనిట్లను, 1783 వీవీప్యాట్‌లను ఫస్ట్ లెవెల్ చెకింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపడుతున్నామన్నారు. ఈవీఎం యంత్రాల చెకింగ్ పూర్తయ్యే వరకు ప్రతీరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవీఎం యంత్రాలను పరిశీలిస్తామన్నారు. యంత్రాలపై ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరిశీలన ప్రక్రియ పూర్తి పారదర్శకంగా వీడియో కెమెరాలో రికార్డు చేస్తూ నిర్వహిస్తామని, ఈవీఎంల పనితీరుపై ఎటువంటి అపోహలు ఉన్నా రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, సూర్యాపేట రెవెన్యూ డివిజన్ అధికారి రాజేంద్రకుమార్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



భవిత కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మంగళవారం వికలాంగుల విద్యార్థుల భవిత కేంద్రాన్ని కేంద్ర బృంద అధికారులు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేంద్ర అధికారి, అమర్ ప్రీత్ దుగ్గల్ , జాయింట్ సెక్రటరీ ఆఫ్ ఇండియా, శుభా మీనా , డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ ఇండియా ఎడ్యుకేషన్ , ఇంద్రజిత్, టెక్నికల్ కన్సల్టెన్సీ, వాకటి కరుణ, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ ఎడ్యుకేషన్, వెంకట నర్సమ్మ జాయింట్ డైరెక్టర్ , జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్, మధ్యాహ్న భోజనం, కేజీబీవీ లతో పాటు ఇతర అంశాలను పరిశీలించారు. భవిత కేంద్రంలో జరిగే కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ఐఆర్సి ఎన్రోల్మెంట్ , ఐఆర్సిలో ఉన్న డిజబులిటీస్ ప్రొఫైల్స్ చూశారు, స్పెషల్‌గా ఫిజియోథెరపీ, సాయి నిఖిల్ (మూగ చెవిటి) అబ్బాయిని సైన్ లాంగ్వేజ్‌లో ఆల్ఫాబెట్స్ అడిగారు. విద్యార్థులు తయారు చేసిన పేపర్ క్రాఫ్ట్ చూసి, విద్యార్థుల తల్లిదండ్రుల తో వారి పిల్లల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి నారాయణ రెడ్డి , ఆలేరు మున్సిపల్ కమిషనర్ చక్రపాణి సెక్టోరియల్ అధికారి అండాలు , జోసెఫ్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ , ఐఈఆర్పిలు మీన, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం



మండలంలోని తిమ్మాపురం మాజీ సర్పంచ్ నోముల నర్సిరెడ్డి తల్లి నోముల నర్సమ్మ ఉప్పలపహాడ్ గ్రామం సర్పంచ్ ఆకుల సరిత తల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగుల ఆనందం తండ్రిమృతి చెందారు. వారి మృతదేహాలను మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బీర్ల ఫౌండేషన్ మండల ఇన్చార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్ పి ఎ సి ఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, సర్పంచులు జన్నాయికోడే నగేష్, కె రామ్ రెడ్డి ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు, మండల నాయకులుకే అనంతరెడ్డి, ఎం సిద్ధులు, కే హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ములుగు జెడ్పీచైర్మెన్ జగదీష్‌కు నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ ఉద్యమకారుడు ,ములుగు జెడ్పీ చైర్మెన్ కుసుమ జగదీష్ అకాల మరణం చెందడంతో ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి నరసింహులు, జిల్లా మాజీ అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రైల్వేగేట్ అవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి పద్మశాలి సంఘం సభ్యులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించిన,ములుగు చైర్మెన్‌గా బాధ్యతలు కొనసాగిస్తున్న కుసుమ జగదీష్ అకాల మరణం తెలంగాణ పద్మశాలి సంఘం కు తీవ్రలోటన్నారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు బాలస్వామి , రాచర్ల నరసింహులు, కందగట్ల నరేందర్, గుజ్జ అశోక్, మెరుగు కృష్ణమూర్తి, బేతి శీను, కందగట్ల సురేందర్, పల్లాల సుదర్శన్, సుల్తాన్ రాజు, కటకం సుదర్శన్, పెండెం శ్రీనివాస్, భోగ సంతోష్, బింగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీపైఅందించాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది రైతులకు అవసర మైనటువంటి విత్తనాలను ఎరువులను ప్రభుత్వం నుండి సబ్సిడీలో ఇవ్వాలని, ఏకకాలంలో ప్రభుత్వం రుణమాఫీని అమలు చేయాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్య మాట్లాడుతూ తుఫాన్‌లో వడగండ్ల వాన వల్ల రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం అందలేదు, రైతుల పంటలకు మద్దతు ధరలు ప్రకటించి వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ఎన్డి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, టంగుటూరు సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు మామిడాల బాల మల్లేష్ , నేరేడు స్వామి, ఎలగందుల సిద్దులు, పైసా రాందాస్, బుషే శ్రీశైలం, ఇక్కిరి సిద్ధులు, వలిగోడ్ల నవీన్, పంజాల మురళి పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై ఇవ్వాలని అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. .ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లపు అడివయ్యా సిపిఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి సహదేవ్ ,ప్రజా సంఘాల నాయకులు మామిడాల బాల మల్లేష్ ,నేరేడు స్వామి, ఎలగందుల సిద్దులు, పైసా రాందాస్, శ్రీశైలం, భాస్కర్ ,సిద్దులు, వీరమల్లు ,నవీన్ కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

రైతు కండ్లల్లో కన్నీళ్లు.. చేతులకు సంకెళ్లు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

రైతు కండ్లల్లో కన్నీళ్ల ,మరోవైపు న్యాయం కోసం ప్రశ్నిస్తే రైతు చేతులకు సంకెళ్ల పరిస్థితి నేడు నెలకొందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మంగళవారం ఒక ప్రకటనలో మాడిపడ్డారు.త్రిబుల్ ఆర్ రోడ్డు లో భూములు కోల్పోయినరైతుల పరిస్థితి చుస్తే కన్నీరు వస్తుందని, గవర్నమెంట్ భూములు తీసుకోకుండా ,పేద రైతుల భూములు గుంజుకోవడం చాలా బాధాకరమన్నారు.కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను అరెస్ట్ చేసి కేసులు పెట్టడం కేసీఆర్ నిరంకుశపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన రైతులను కోర్టుకు తీసుకొని వచ్చే క్రమంలో, వారి చేతులకు సంకెళ్లు ఉండటం కన్నీరు పెట్టించే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

న్యాయవాద వృత్తుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి

భువనగిరి రూరల్ :2023-24 విద్యా సంవత్సరానికి గాను న్యాయవాద వృత్తిలో (03) సంవత్సరముల శిక్షణ కొరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని యస్ సి కులములకు చెందిన న్యాయవాదుల పట్టభద్రులైన నుండి షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, యాదాద్రి భువనగిరి జిల్లా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సి వెల్ఫేర్ అధికారి ఎం జయపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయశాస్త్రములో డిగ్రీ ఉత్తీర్ణులై తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ. 2.00 లక్షలకు మించని, యస్సి అభ్యర్థులు అర్హులని తెలిపారు. శిక్షణ కాలములో నెలకు రూ. 1,000/- ల చొప్పున స్టైఫండ్, పుస్తకముల కొనుగోలు కొరకు ఒకసారి మాత్రమే రూ.6,000/- లు చెల్లించబడునని, జూన్ 30 తేదీలోపు ఆన్ లైన్ https://telanganaepass .cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు పూర్తి బయోడేటాతో పాటు కులము, ఆదాయము మీ సేవా ద్వారా పొందినవి అయి ఉండవలెను, పదవ తరగతి నుండి డిగ్రీ వరకు యల్.యల్.బి. మార్కుల జాబితాతో పాటు బార్ కౌన్సిల్ నమోదు (తప్పనిసరిగా) పత్రములతో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం నందు సంప్రదించాలని కోరారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన నియోజకవర్గ నాయకులు

ఆలేరుటౌన్:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆలేరు నియోజకవర్గంలోని నాయకులు ఉమ్మడి నల్లగొండ ,వరంగల్ , ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి, సుధా గాని ఫౌండేషన్ చైర్మన్ సూదగని హరిశంకర్ గౌడ్, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎంపికయ్యారు. ఇటీవల కాలంలో పార్టీలో చేరి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

బడుగుల లింగయ్య యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్



రాజ్యసభ ఎంపీ, సూర్యాపేట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేటలోని బడుగుల లింగయ్య యాదవ్ నివాసంలో మంగళవారం యాదాద్రీశుని లడ్డూ మహేంద్ర యువసేన అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర యువసేన అధ్యక్షులు అధ్యక్షులు మిట్ట అనిల్ గౌడ్, మిట్ట బాలస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళాసంక్షేమానికి ప్రభుత్వం కృషి



- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

మహిళల భద్రత, మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్ లో ఆలేరు నియోజకవర్గ స్థాయి మహిళా సంక్షేమ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్రంలో పుట్టిన బిడ్డల కెసిఆర్ కిట్లు, 12 వేల రూపాయలను, అంగన్వాడీల ద్వారా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, చిన్నారులకు పౌష్టికారాన్ని, ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలను గర్భిణీ స్త్రీలకు 102 అంబులెన్సును అందుబాటులో ఉంచిందని, ప్రభుత్వ, గురుకుల పాఠశాలల ద్వారా మంచి విద్య బోధన, ఉన్నత విద్యలను అభ్యసించుటకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తుందని, ఆడబిడ్డ వివాహాలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా లక్ష 116 రూపాయలను, మహిళల భద్రతకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ షీ టీమ్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇండ్లు లేని పేదలు ఇండ్లు కట్టుకునే అందుకోసం మహిళల పేరుతో ఏర్పాటు చేసిన గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన మండలంలోని 62 మంది లబ్ధిదారులకు కలెక్టర్‌తో కలిసి ఆమె చెక్కులను పంపిణీ చేశారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా అందించే బ్యాంకు రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులలో మహిళా ఉద్యోగులు నిజాయితీగా పనిచస్తారని ప్రజలు ఎక్కువగా నమ్ముతున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆదర్శంగా తీసుకుంటూ ఇతర రాష్ట్రాలలో మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. అంగన్వాడి, ఆశా కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ అంగన్వాడీ టీచర్లను, ఐకెపి సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ పిడి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, సిడిపిఓ జోష్న, తాసిల్దార్లు జయమ్మ,జ్యోతి, ఎంపీడీవో బి యాదగిరి, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్ పి టి స నరేందర్ గుప్తా స్థానిక సర్పంచ్ జె. నాగేష్,ఎంపీటీసీ యాస కవిత, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు సర్పంచులు, అంగన్వాడి, సేర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం:మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత కృషి చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయి మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని జై హిందూ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఎమ్మెల్యే కూసకుంట్ల ప్రభాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చారు.కోలాటం ఆటపాటలతో అలరింపజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. మహిళల గురించి కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలో ఉన్న మహిళా సంఘాలకు రూ.26 కోట్ల 32 లక్షల 95వేల చెక్కును మహిళలకు అందజేశారు. నారాయణపురం,పుట్టపాక గ్రామాలకు సంబంధించి చేనేత జోలి శాఖకు చెందిన రూ.3 కోట్ల19 వేల చెక్కు,చేనేత బీమా పథకం కింద పది లక్షల రూపాయల విలువ గల చెక్కులను ఇద్దరి చేనేత కార్మికులకు



అందజేశారు.ట్రాక్టర్,డంప్ యార్డ్,శ్మశాన వాటిక,ప్రకృతి వనం లాంటి అద్భుతమైన పథకాలు ప్రతి గ్రామానికి ఇచ్చిన ఘనత ఒక్క కేసీఆర్‌దే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి,సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, పిఎసిఎస్ చైర్మన్లు జక్కడి జంగారెడ్డి, దొడ యాదిరెడ్డి,ఎంపీటీసీ గాలయ్య పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తాసిల్దార్ శ్రీనివాస రాజ్, ఎంపీడీవో రాములు,వెలుగు ఏపీఎం జి. యాదయ్య నాయకులు కత్తుల లక్ష్మయ్య, మన్నేంద్రసేనారెడ్డి,జక్కిడి యాదిరెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్వాడీ టీచర్లు వైద్య సిబ్బంది మహిళా సంఘం నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

నోముల నర్సిరెడ్డిని పరామర్శించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్



నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

మండలంలోని తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ జర్నలిస్ట్, సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు నోముల నర్సిరెడ్డి తల్లి నోముల నర్సమ్మ తిమ్మాపురంలోని స్వగృహంలో అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించారు. మంగళవారం ఆమె భౌతికకాయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్ పార్టీ జిల్లా మండల కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నర్సిరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్,కల్లూరి మల్లేశం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం మండల నాయకులు రాచమల్ల సత్తయ్య, ఎలిమినేటి జహంగీర్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-భువనగిరి

రైతులకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతియుతంగా పోరాటం చేస్తున్న రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా నేడు భువనగిరి కోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా నల్గొండ నుండి వచ్చిన రైతులకు జైలు అధికారులు బేడీలు వేసి తీసుకురావడానికి సీపీఐ(ఎం) తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.వారు తీవ్రవాదులు, ఉగ్రవాదులు కాదని పేర్కొన్నారు. వారిపై పెట్టిన అక్రమ కేసులు బేషరతుగా ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. రైతులకు బేడీలు వెయ్యడం రాష్ట్ర రైతాంగాన్ని .ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతులు మరిన్ని బాధలు పడడం బాధాకరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం త్రిబుల్ ఆర్ అలాట్మెంట్ ను మార్చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడ వద్దని హితవు పలికారు.

మంత్రి ఎమ్మెల్యే ఆదేశాల మేరకే రైతులకు బేడీలు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్



నవతెలంగాణ-భువనగిరి

మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాలతోనే రైతులపై నాన్ బెయిలే బుల్ కేసులు నమోదు చేసి, అక్రమంగా అరెస్టు చేసి, తీవ్రవాదులాగా రైతులకు సంకెళ్ల వేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక రహదారి వంగలలో విలేకరులతో మాట్లాడారు.రైతులకు సంకెళ్ల వేయడంతో రైతుల కుటుంబాల్లో కన్నీళ్లు పెట్టించారని ఆవేదన వ్యక్తపరిచారు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతులకు ఇచ్చిన కానుకగా వేడిలు వేశారా అని ప్రశ్నించారు రైతుల మీద పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఆర్ అలాట్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు అలాట్మెంట్ మార్చే వరకు రైతులతో కలిసి ఉద్యమిస్తామని తెలిపారు రైతుల పక్షాన కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీస్కుంట సత్యనారాయణ,వలిగొండ ఎంపీపీ రమేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వానికి పోయేకాలం దగ్గర పడ్డది

రైతులకు సంఖ్యలు వేస్తారా

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తమ భూములు కోల్పోతున్నాయని ఆవేదనతో శాంతియుతంగా నిరసన తెలుపుతూ రైతులకు సంఖ్యలు వేస్తారా ప్రభుత్వానికి గద్దె దిగిపోయే కాలం వచ్చిందని కేసీఆర్ సర్కార్ పై భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రైతులకు సంఖ్యలు వేసి భువనగిరి కోర్టుకు తీసుకు వచ్చిన సందర్భంగా ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. భూ సేకరణ పేరుతో రీజినల్ రింగ్ రోడ్ కోసం కొన్ని మాసాలుగా భూములు తీసుకుంటున్నాడని విమర్శించారు .దళితుల భూములు బలవంతంగా గుంజుకోవడం బాధాకరమన్నారు ప్రభుత్వ భూములు తీసుకోకుండా రైతుల దగ్గర ఉన్న ఎకరం రెండెకరాల భూమిని గుంజుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కొందర్ని అరెస్ట్ చేసిజైలుకు పంపారు. ఈ సందర్భంలో వారికి భువనగిరి జిల్లా సెషన్స్ కోర్టు మేలు మంజూరు చేసింది అన్నారు కోర్టుకు తీసుకువచ్చే క్రమంలో రైతులకు బేడీలు వేసిన దృశ్యాన్ని చూసి తన కళ్ళల్లో నీళ్ళు తిరిగాయని కంటతడి పెట్టారు. సంకెళ్ల వేసి తీసుకొచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అధిక ఆదాయానిచ్చేపంటల వైపు దృష్టి సారించాలి

- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ శ్రీ కంచర్ల రామకృష్ణారెడ్డి



నవతెలంగాణ -రామన్నపేట

రైతులు మూస పద్ధతిలో పంటలు సాగు చేయకుండా, తక్కువ శ్రమ ఉండి అధిక దిగుబడులు, అధిక ఆదాయాన్ని ఇచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని ఎన్నారం గ్రామంలోని రైతులకు మంగళవారం ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతోనే రైతుల ఆర్థికాభివృద్ధి జరుగుతుందన్నారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగును విస్తరణకు శ్రీకారం చుట్టారన్నారు. రైతులు ఒకే పంట కాకుండా మారుతున్న కాలానికి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుకు అడుగులు వేయాలన్నారు. జిల్లా, మండల ప్రజలకు ఈ పంట కొత్తదని, ఎలాంటి అపోహలకు గురి అవ్వద్దన్నారు. ఆయిల్ ఫెడ్ సిబ్బంది అందుబాటులో ఉంటూ మీకు ఆయిల్ పామ్ సాగులో తగు సలహాలు, సూచనలు ఇస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఏనుగు వెంకటరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి కే. కవిత, ఆయిల్ పెడ్ జిల్లా కోఆర్డినేటర్ ఏ. ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి బి.యాదగిరిరావు, ఎం. శ్రీనివాస్, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ వై.ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ కాదా..



- కొత్త రుణాలు ఇవ్వరా

ఆలేరురూరల్:2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి సీఎం కేసీఆర్ ఎన్నో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తానన్న మాట ఏమైందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ప్రశ్నించారు .మంగళవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారం వచ్చి పది సంవత్సరాలు ఐదు ఉన్నప్పటికీ రైతులకు రుణమాఫీ కాకపోవడం కొత్త రుణాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. 2023లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు చేస్తామని హామీ ఇచ్చారు మహిళలకు వంట గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు దీప, మాజీ సర్పంచ్ శంకరయ్య ,మాజీ పాల సెంటర్ చైర్మన్ గాజుల దశరథ ,నాయకులు గణేష్ ,రవి ,రంగయ్య, బిక్షపతి ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ - రాజాపేట

రైతులకు నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మితే ఫెర్టిలైజర్ షాప్ యజమానులపై కఠిన చర్య తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా స్క్వాడ్ టీం వ్యవసాయ సహాయ అధికారి రాజేష్ బుధవారం మండలంలోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను చూడడంజరిగింది. సరసమైన ధరలకు నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారి మాధవి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన విద్యతోనే చక్కని భవిష్యత్

నవతెలంగాణ-నకిరేకల్

చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా చక్కని భవిష్యత్తు ఇవ్వగలమని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.కె ఆరిఫ్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ బాల కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మెయిన్ సెంటర్ లో మండల న్యాయ సేవా కమిటీ, పోలీస్ శాఖ, జన విజ్ఞాన వేదిక సంయుక్త నిర్వహణలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ రాఘవరావు మాట్లాడుతూ చిన్నారుల మానసిక శారీరక భౌతిక అభివృద్ధికి ఆటగా కలిగించే ఏ పనిలోనైనా వారిని వినియోగించడం బాల కార్మిక త కిందకు వస్తుందన్నారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ వీరస్వామి, సీనియర్ న్యాయవాదులు బి ప్రకాష్ రావు, పోతుల మల్లయ్య వెంకన్న, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి, ఎస్ ఐ గోపి కృష్ణ, జేవీవీ బాధ్యులు వి.నగేష్, బి.సుధాకర్, లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు ఎస్. వెంకటేశ్వర్ రావు, రాంరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోతుల లక్ష్మయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తాటికల్ రోడ్డుకు చెందిన పోతుల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ధైద రవీందర్ లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కార నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి , సామాజిక కార్యకర్త వంటెపాక అంబేద్కర్ , పోతుల రాములు , పోతుల రాం చంద్రయ్య , పోతుల వెంకట్ నారాయణ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , అశ్విన్ , వంటెపాక సతీష్ , పందిరి సతీష్ పాల్గొన్నారు.



బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో శ్రీ కనక దుర్గమ్మ సెంటర్ లో రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి,సింగిల్ విండో వైస్ మెంబ్ సైదులు,వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు ,పొన్నం లక్ష్మయ్య , జిట్టా చంద్రకాంత్, బెల్లి సత్తయ్య ,కోనేటి కృష్ణ ,జిట్ట బొందయ్య ,జగిని బిక్షం రెడ్డి ,దాసరి నరసింహ ,చిత్రగంటి ప్రవీణ్ ,శీల సత్యనారాయణ ,రంగ వెంకన్న ,గంట శ్రీనివాస్ రెడ్డి, జిట్ట శేఖర్ ,జోగు శ్రీకాంత్, జయారఫ్ శివప్రసాద్ ,సంసింగ్ , తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చండూర్

మండలంలోని బోడంగి పర్తి గ్రామంలో ఎంపీటీసీ నిధుల నుండి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఎంపీపీ పల్లె కళ్యాణి రవి కుమార్ 8 లక్షల రూపాయల తో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మంచి కంటి రాని వెంకటరమణ,కో ఆప్షన్ మెంబర్ ఎండి సుజావుద్దీన్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



భట్టి పాదయాత్ర కాంగ్రెస్ అంతర్గత కలహాల యాత్ర

- భట్టి మాటలన్నీ రాజకీయ దుష్ప్రచారమే
- మీడియాతో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్ చాట్

నవతెలంగాణ-నల్లగొండ

భట్టి పాదయాత్ర కాంగ్రెస్ అంతర్గత కలహాల యాత్రగా మారిందని, కాంగ్రెస్ నేతల పాదయాత్రలు అన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగుతున్నాయని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం నల్గొండజిల్లాకేంద్రంలోని తన నివాసంలో గుత్తా మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టుల అలస్యానికి బిఆర్ఎస్ ప్రభుత్వం, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి తో పాటు నేను కారణమంటూ రాజకీయ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టుల నేపథ్యం, పరిస్థితులపై భట్టి అవగాహన లేకుండా తమపై విమర్శలు చేస్తున్నారని గుత్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. భట్టి పాదయాత్ర కాంగ్రెస్ అంతర్గత కలహాల యాత్రగా మారిందని, కాంగ్రెస్ నేతల పాదయాత్రలు అన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ హయంలో ఎత్తిపోతలలో భాగంగా 50 కిలోమీటర్ల మేరకు కాలువ పూర్తవ్వగా, 1989లో వచ్చిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనులను అటకెక్కించిందన్నారు. జిల్లా ప్రజల సాగునీటి అవసరాల కోసం జలసాధన సమితి సహ ప్రతిపక్షంగా ఉన్న తాము ఆనాడు ఉద్యమాలు చేశామన్నారు. కోదండపూర్ వద్ద విజయభాస్కర్ రెడ్డి హైదరాబాద్ తాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో పోలీస్ కాల్పుల ఘటన సైతం చోటుచేసుకుందన్నారు. తదుపరి వచ్చిన ఎన్టీఆర్ ప్రభుత్వం పడిపోయాక చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తనతోపాటు కూడిన ఆరుగురు సభ్యుల కమిటీని నియమించి సొరంగం, ఎత్తిపోతలలో ఏది ముందుగా చెపట్టాలన్న దానిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. పర్యావరణ అటవీశాఖ అనుమతులు, సొరంగం త్రవ్వకం ఆలస్యం నేపథ్యంలో ఎత్తిపోతల పథకాన్ని



ముందుగా చేపట్టాలని నిర్ణయించి ఈ మేరకు పుట్టంగండి వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు..2001లో మొదటి పంపు, 2005లో రెండో పంపు ఏర్పాటుతో హైదరాబాద్కు తాగునీరు, జిల్లా ప్రజలకు సొరంగం ప్రాజెక్టు పరిధిలో ప్రతిపాదించిన ప్రాంతాలకు సాగు, తాగు నీటి వసతి కల్పించమన్నారు. బిల్లుల భారం లేకుండా హైదరాబాద్ జలమండలి డ్రింకింగ్ వాటర్ కు ఎత్తిపోతల అనుసంధానం చేశామన్నారు. ఆనాడు సుంకిశాల నుండి నల్గొండకు మంచినీళ్ల వద్దని, ముప్పారం ముద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వామపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయగా, మొండిగా ఉదయ సముద్రం రిజర్వాయర్కు ఏఎంఆర్పి ఎత్తిపోతల లింక్ చేసి 1.5 టీఎంసీల నీళ్లను అందించే ఏర్పాటు చేశామన్నారు.శ్రీశైలం సొరంగం ప్రాజెక్టుకు వైఎస్ఆర్ ప్రభుత్వం శంకుస్థాపన చేసినప్పటికీ అంతకు ముందుగానే, ఆసియా లో అతిపెద్ద ఎత్తిపోతల ఏఎమ్మార్పీ ప్రాజెక్టును పూర్తి చేసి 93 చెరువులను నింపి,మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు, 500 గ్రామాలకు తాగునీటి వసతి కల్పించే పనులను టిడిపి పూరి చేసిందన్నారు.సొరంగం ప్రాజెక్టుకు లభించిన కఠినమైన పర్యావరణ అటవీ అనుమతులు, టీబీఎం మిషన్స్ ,వరద నీరు సమస్యలతో తవ్వకం పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. 45 కిలోమీటర్లకు 35 కిలోమీటర్ల సొరంగం పూర్తయిందని, అవుట్ లెట్ పనులు ఆగిపోయినా, ఇన్ లెట్ పనులు కొనసాగుతున్నాయని, బేరింగ్ మిషన్ సమస్యతో నాలుగు నెలలుగా ఆ పనులు కూడా నిలిచిపోయాయన్నారు.నక్కలగండి వద్ద సొరంగం 7:30 కిలోమీటర్లు, ప్రాజెక్టు పనులు పూర్తికాగా గేట్ల ఏర్పాటు మిగిలిందన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మూడుసార్లు సమీక్ష చేసి ఎస్ఎల్బీసీ కాంట్రాక్టర్ జయప్రకాష్ సంస్థను పిలిచి, ఏటా వందకోట్ల అడ్వాన్స్ ఇస్తూ, విద్యుత్ బిల్లులు కడుతూ పనులు జరిపించేలా ఏర్పాటు చేశారన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే అవగాహన లేకుండా భట్టి సొరంగం ప్రాజెక్టు పనులు మావల్లే ఆలస్యం అవుతున్నాయి అంటూ, జిల్లా సాగు తాగునీటి కోసం తామేమి చేయలేదంటూ పాదయాత్రలో అబద్దాలు చెప్పడం విచారకరమన్నారు. భట్టి మాటలు జిల్లా ప్రజలు నమ్మబోరని వారికి ఎవరేమి చేశారో తెలుసు అన్నారు. సీఎం కేసీఆర్ దేవరకొండ మునుగోడు నియోజకవర్గం ప్రజల కోసం 6,190 కోట్లతో డిండి ఎత్తిపోతల పథకం పనులకు చేపట్టారన్నారు. భట్టి తనపై మూడు పార్టీలు మారాడు అంటూ చేసిన విమర్శలపై గుత్తా మండిపడ్డారు. చంద్రబాబు తనకు ఎంపీ టికెట్ నిరాకరించిన సందర్భంలో దివంగత వైయస్సార్ ఆహ్వానంతో కాంగ్రెస్ లో చేరి రెండు పర్యాయాలు ఎంపీగా గెలిచానన్నారు. ఆ పార్టీలో అంతర్గత కలహాలతో వేగలేక తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని గమనించి జిల్లా అభివృద్ధి లక్ష్యంతో బిఆర్ఎస్ లో చేరాను అన్నారు. పూటకో పార్టీలో చేరబోతున్నట్లుగా చెప్పే కాంగ్రెస్ నేతల కంటే ఏదో ఒక పార్టీలో చేరి ప్రజల కోసం పనిచేయడమే మేలన్నారు. భట్టి పాదయాత్ర జిల్లాలో రోజుకు కేవలం మూడు కిలోమీటర్లు మాత్రమే ఎందుకు సాగుతుందో ప్రజలకు చెప్పాలన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండకు ప్రియాంక గాంధీని తీసుకువచ్చేదాకా భట్టి పాదయాత్ర నల్గొండకు చేరేటట్లు లేదంటూ గుత్తా చురకలేశారు. తెలంగాణలో 24 గంటలు విద్యుత్తు పై భట్టి విక్రమార్క అవగాహన రహితంతో మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రం వచ్చినప్పుడు 7,778 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సమర్ధాన్ని రెట్టింపు చేస్తూ తొమ్మిదేళ్లలో కేటీపీసీ నుండి 600 మెగావాట్లు, లోయర్ జూరాల నుండి 240, పులిచింతలలో 120, కె టి పి ఎస్ స్టేజ్ సెవెన్ నుండి 800, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి 1080, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి 1200, చత్తీస్ గడ్ నుండి 1000, పవన విద్యుత్ 128 మెగావాట్లు , సోలార్ విద్యుత్ 5278 మెగావాట్లతో కలిపి మొత్తం 18567 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకున్నామని గుత్తా వివరించారు.

గిరిజన చైతన్యయాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నిడమనూరు

నేడు పెద్దవూర మండలం లోని గెమ్యానాయక్‌తండా నుండి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రారంభమవుతున్న గిరిజన చైతన్య యాత్రను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యడవెల్లి వల్లభ్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన మట్లాడుతూ ఎనిమిదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు.పేద ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు.అనేక పథకాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని,వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసి ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వెంటనే నిరుపేదల పక్షాన పాలన ఉంటుందని దీమా వ్యక్తం చేశారు.



జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జిగా రామలింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జనసేన పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా చెరుకుపల్లి రామలింగయ్యకు ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా. రామలింగయ్య మాట్లాడుతూ తనను నమ్మి బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసమై పని చేస్తానని తెలిపారు.

విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ దేవరకొండ

నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన కొలు కులపల్లి ప్రవళికను దేవర కొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అభి నందించారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించడం అభినంద నీయమన్నారు.విద్యార్థులు క్రీడలలో రాణించాలని కోరారు.క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్‌రెడ్డి,బాలయ్య, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బాసర ట్రిపుల్‌ఐటి విద్యార్థి అనుమానాస్పద మృతిపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-నల్లగొండ

బాసర ట్రిపుల్ ఐటిలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దీపికా అడ్మినిస్ట్రేషన్ భవనం బాత్రూమ్ లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఐటీలో పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని సరైన సౌకర్యాలు కల్పించలేదన్నారు. బాత్రూంలో జారిపడి మృతిచెందిందా అనే కోణంలో అనుమానం ఉందని ఈ మృతిపై సమగ్రమైన విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. బాచుపల్లి కార్పొరేట్ నారాయణ జూనియర్ కళాశాలలో హస్టల్ భవనంపై నుండి పడి వంశిక అనే మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కిందపడి చనిపోయిందన్నారు. పూర్తిస్థాయిలో తరగతులు ప్రారంభం కాకముందే హస్టల్‌లో విద్యార్థులను పెట్టి తరగతులు బలవంతంగా నడుపుతున్నారని ఈ ఒత్తిడి కారణంగా విద్యార్థిని చనిపోయిందని పేర్కొన్నారు. తక్షణమే విచారణ జరిపించి ,యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ,లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో నుంచి మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో యువజన విభాగం నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారిని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించినట్టు ఆ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ యువజన విభాగం నాయకులు రాసాల లింగస్వామి యాదవ్, మాకోలు శ్రీకాంత్, గడగొట్ల వెంకటేష్, గజ్జి మల్లేష్, మేకల మహేష్, గజ్జి వంశీ, రాళ్ల బండి నరేష్ చారి, వల్లపు అశోక్, కడమంచి పరుశురాం, సంపంగి నరేష్, ఎప్పటి నరేష్, పరమేష్ మహేష్, శివమణి, మధు, వినోద్ కుమార్ గడసందుల శివ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు పుట్ట వీరేష్ యాదవ్, నల్ల మాసం సత్యానారాయణ గౌడ్, వార్డు మెంబర్లు జనగామ మహేష్, జనగామ అశోక్, యువజన విభాగం నాయకులు మాకోలు భాను, రాసాల కృష్ణ, రాసాల శరత్ యాదవ్ పాల్గొన్నారు.



ఉత్తమ ఆర్పీ మంజులకు సన్మానం

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని 31 వ వార్డు బంజారాహిల్స్ కు సంబంధించిన ఆర్పీ దాసరి మంజులకు ఉత్తమ అవార్డు పొందిన సర్దర్భంగా స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మంగళవారం సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంలోని ఏకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన దశాబ్ద ఉత్సవాల్లో 31వ వార్డు బంజారాహిల్స్‌లో మహిళలకు అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలను మహిళల వద్దకు మంజుల తీసుకువెళ్లి వారిని చైతన్యం చేయడం జరుగుతుందన్నారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఈ నెల 17,18 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహా సభను విజయవంతం కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం ఆలేరు బార అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కరపత్రం విడుదలచేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 17 న జరిగే సెమినార్ కు ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు రిటైర్డ్ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి , హై కోర్టు న్యాయమూర్తి కూనురు లక్ష్మణ్, 18 న జరిగే రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ అనే అంశం పై సెమినార్ కు తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల భూయన్ హాజరుకానున్నట్టు తెలిపారు. మహాసభలకు 400 మంది ప్రతి నిధులు హజరవు తున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో భువనగిరి జిల్లా కోర్టు ఏపీ జిపి, గొట్టిపాముల బాబు రావు , న్యాయ వాదులు బార్ మాజీ అధ్యక్షులు శ్రీ హరి, పెంట రమేష్, రవి కుమార్, గణేష్, హరి కృష్ణ, సిద్దులు, ఉమా పతి తది తరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు ఎటుపోయాయి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు నియోజకవర్గానికి రెండుసార్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎటుపోయాయని బీజేపీ మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర అన్నారు మంగళవారం మండలంలోని టంగుటూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 2018 ఎన్నికల్లో హామీలు భాగంగా అమ్మనబోలు చందపల్లి అమ్మనబోలు చామపూరు బిటి రోడ్లు అభివృద్ధి చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఆ రోడ్లపై తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని ఎద్దేవా చేశారు. ఆవాస గ్రామాలైన హనుమాన్ నగర్ అభి నగర్ నిమ్మ నగర్ ప్రజలకు రోడ్డు వేస్తానని చెప్పి ఇంతవరకు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్ ,యువ మోర్చా అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ,నాయకులు తీరాల శంకర్ ,శేఖర్, సాయి ప్రసాద్ ,శంకర్, భాను ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మహిళా ఉద్యోగిగా ఏఈఓ శ్రావణి

నవతెలంగాణ -నూతనకల్

తెలంగాణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గస్థాయి ఉత్తమ మహిళ ఉద్యోగిని మండల పరిధిలోని తళ్ళ సింగారం కస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని శ్రావణి ఎంపిక కావడం పట్ల మంగళవారం పలువురు వర్షం వ్యక్తం చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం ఒక మహిళ అనునిత్యం రైతులకు సేవలందించి నియోజకవర్గస్థాయిలో ఇంతటి గుర్తింపు సంపాదించడాన్ని పలువురు రైతులు మండల అభినందించారు.

త్రిబుల్‌ఆర్ రైతులకు బేడీలు వేయడం సరికాదు

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టుకు త్రిబుల్ ఆర్ రైతులు పై అక్రమంగా కేసులు పెట్టి నల్లగొండ సబ్ జైల్ లో రిమాండ్ లో ఉన్న రైతులను కోర్టుకు తీసుకువస్తూ రైతుల చేతులకు సంకెళ్లు వేయడాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్‌తీవ్రంగా ఖండించారు మంగళవారం ఆయన రైతులను పరామర్శించి మాట్లాడుతూ మే నెల 30న ప్రజాస్వామ్య రీతిలో రాయగిరి త్రిబుల్ ఆర్ బాధితుల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరహార దీక్షలు చేస్తూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాటుకై వచ్చిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ శాసనసభ్యులంతా రైతుల చేస్తున్న రిలే నిరాహార దీక్షలు పట్టించుకోకుండా వెళ్లిపోవడాన్ని నిరసిస్తూ రైతులు ఆవేదన వ్యక్తపరిచారని తెలిపారు. నాన్ బేలబుల్ కేసులు పెట్టి అర్ధరాత్రి పూట దళిత బడుగు బలహీన వర్గాలను చెందిన రైతులను అరెస్టు చేయడం జైలుకు పంపియడం బాధాకరమన్నారు. ఆ రైతుల 14 రోజులు రిమాండ్ చేసి ఈరోజు రైతులను నల్లగొండ జైలు నుండి భువనగిరి కోర్టుకు తీసుకొని వస్తూ రైతుల చేతులకు సంకెళ్ల వేయడం అన్నదాతనే అవమానపరిచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని జగదీశ్వర్ రెడ్డిని రాబోయే శాసనసభ ఎన్నికలలో ప్రజా కోర్టులో ఈడ్చి కచ్చితంగా ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పడిగెల ప్రదీప్, జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అమానత్ మధు పాల్గొన్నారు.



ఘనంగా బడుగు లింగయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల కేంద్రంలోని మంగళవారం రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ అధ్యక్షుడు పోలగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ బాల్ నరసయ్య, గ్రామ శాఖ ఉపేందర్ ముదిరాజ్, సర్పంచ్ నవీన్ గౌడ్, దామోదర్ గౌడ్‌ఉప సర్పంచ్ జూపల్లి భరత్, నాయకులు కట్ట శ్రీకాంత్, మహేష్,మల్లేశ్ తదితరు నాయకులు పాల్గొన్నారు.



శ్రవణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో మంగళవారం మంగళవారం బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాలువా , పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, దయ్యాల సంపత్, బింగి గణేష్, జూకంటి వెంకటేష్, ఆలేటి అజయ్ కుమార్ ,పల్లె మహేష్ గౌడ్, జింకల భరత్, ఎండి మహమ్మద్, కందుల వినయ్, కటకం బాలరాజు, బాసాని ప్రశాంత్, కందుల టింకు, కుమార్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -రాజాపేట

రాజాపేట మండల కేంద్రానికి చెందిన నేమిల మచ్చేందర్ ఇటీవలఅనారోగ్యంతో మృతి చెందడం జరిగింది . వారి కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంధిలా భాస్కర్ గౌడ్,కాకల్లా ఉపేందర్ ,శ్రీశైలం, రేగుసిద్ధులు, వీరేశం, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి మహేందర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసం వద్ద ,జిల్లా ఆర్టిఏ నెంబర్ పంతం కృష్ణ ఆధ్వర్యంలో తిరుమల,తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం అందించి,టీటీడీ దేవస్థాన వారి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జింకల రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





చెండమ్మకు నివాళులు

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు గడ్డం సిద్ధులు తల్లి చెండమ్మ మృతదేహానికి మంగళవారం గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చాడ నాగరాజు , శంకరయ్య, రాజు, ఆంజనేయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన వార్డు సభ్యులు

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన 13వ వార్డు సభ్యుడు అమృతం బాలరాజు ఇటీవల బీఆర్ఎస్‌లో చేరారు. ఆ పార్టీ ఒంటెద్దు పోకడ నచ్చక మంగళవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీర్లా ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి తన సొంత పార్టీ అయినటువంటి కాంగ్రెస్ పార్టీలోకి చేరానని తెలిపారు.

ఈతకెళ్లి విద్యార్థి మృతి

నవతెలంగాణ- ఆలేరురూరల్



ఈత నేర్చుకోవడానికి వెళ్లి విద్యార్థి మృతి చెందిన సంఘటన కొల్లూరులో మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కటికే సాయి తేజ 15 సంవత్సరాలు ఉదయం 9 గంటల సమయంలో బాయి దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి సుమారు రెండు గంటలు అయినా రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో పక్కన ఉన్నటువంటి పెద్ద చెరువులోకి వెళ్లి చూడగా శివమై తేలాడు ఈత నేర్చుకోవడానికి వెళ్లి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

మల్లేశంకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఆలేరు పట్టణానికి చెందిన మంచనా మల్లేశం చేస్తున్న సామాజిక సేవను గుర్తిస్తూ శాలువా, పూలమాలలతో మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కవి రచయితలు , బండిరాజుల శంకర్, పోరెడ్డి రంగయ్య, బైరపాక స్వామి, చంద్రయ్య, మధు, భవాని, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీ పాత నేరేడుచర్లకు చెందిన టైలర్ ఢీకొండ వెంకన్న తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న మున్సిపల్ వైస్‌చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డి మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి వెంకన్నను పరామర్శించారు.వెంకన్న చికిత్సకు ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.వెంకన్న కుటుంబానికి అన్నివిధాలుగానూ ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, సంయుక్త కార్యదర్శి గంటసైదులు, పుల్లారావు, బషీర్ భాయ్, ఎస్‌కె.లతీఫ్, శ్రీనివాస్‌చారి, నరేష్, సైదా, దేవ్‌రెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.